విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 15, డిసెంబరు - 2024 8 పేజీలు

సందర్శక ప్రాంతంగా పింఛ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తాం :అసిస్టెంట్ కలెక్టర్ వైకోమ్ నదియాదేవి

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీలో యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి జలాశయం సందర్శకుల ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని రాజంపేట అసిస్టెంట్ కలెక్టర్ వైకోమ్ నదియాదేవి పేర్కొన్నారు, శనివారం పంచా ప్రాజెక్టును ఆమె సందర్శించి ప్రాజెక్టు గేట్లు కాలువలు పరిశీలించారు అనంతరం ప్రాజెక్టు విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఈ ఈ వెంకట రామయ్య,అసిస్టెంట్ ఇరిగేషన్ ఇంజనీర్ బి నాగేంద్ర నాయక్‌లు మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టు సముదాయంగా గెస్ట్ హౌస్ నిర్మాణం ఉండేదని శిథిలావస్థకు చేరి పాడైపోయిందని అన్నారు ప్రతినిత్యం సందర్శకులు అధికంగా వస్తుంటారని ప్రాజెక్ట్ గెస్ట్ హౌస్ తో పాటు సందర్శకులకు పార్కును ఏర్పాటు చేయాలన్నారు దీని కామ సానుకూలంగా స్పందించి ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన భద్రత, పొదుపు ప్రతి ఒక్కరి భాధ్యత

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణలో కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర కడప జిల్లా బ్యూరో : ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేది వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి గోడ పత్రాలు, కరపత్రాలను శనివారం తన క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి విడుదలచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంధనాన్ని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ వారోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. భవిష్యత్తు తరాల కోసము ఇంధన భద్రత, ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, శక్తిని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి, శక్తిని పొదుపు చేయడం జీవితంలో భాగంగా చేసుకోవడానికి ప్రేరణ ఇస్తుందని తెలియజేశారు. శక్తిని పొదుపు చేయడానికి, శక్తి-తయారు చేసే పరికరాలను ఉపయోగించడం, పునరుద్ధరణ వనరులను ఉపయోగించడం వంటి విధాలుగా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని తెలియజేశారు.తదుపరి ఇంధన సామర్థ్యం, పరిరక్షణ ప్రాముఖ్యత, విద్యుత్ ఆదా గురుంచి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రసంగాలు, ర్యాలీలు మరియు విద్యార్థులలో అవగాహన కల్పించుటకు వ్యాసరచన పెయింటింగ్ పోటీలు మరియు వర్క్ షాప్, వేబినార్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భవిష్యత్ భావి తరాల వారికి వెలుగులు అందిచడం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతతో విద్యుత్ పొదుపు చేయాలనీ కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై మక్కువ పెంచుకోవాలి

సిపి బ్రౌన్ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన తెలుగు వైభవ కార్యక్రమంలో భారత సుప్రీం కోర్ట్ విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి వెంకటరమణ ఉద్ఘాటన

విశాలాంధ్ర కడప జిల్లా బ్యూరో : ప్రతి ఒక్కరూ తెలుగు భాష పై మక్కువ పెంచుకొని, తెలుగు భాషను పరిరక్షించుకోవాలని భారత సుప్రీం కోర్ట్ విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎల్.వి వెంకటరమణ పేర్కొన్నారు.శనివారం సిపి బ్రౌన్ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన తెలుగు వైభవం "కార్యక్రమానికి భారత సుప్రీం కోర్ట్ విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎల్.వి వెంకటరమణ ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత సుప్రీం కోర్ట్ విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి వెంకటరమణ మాట్లాడుతూ... సి పి బ్రౌన్ బ్రిటిష్ నుంచి మన తెలుగు రాష్ట్రానికి వచ్చి తెలుగు భాష పై మక్కువ పెంచుకొని తెలుగు భాషకు కృషి చేశారన్నారు. సిపి బ్రౌన్ తన మొత్తం జీవితాన్ని తెలుగు భాష కోసం అంకితం చేశారన్నారు.ఇంగ్లీష్-తెలుగు నిఘంటువును తయారుచేసి మనకు అందించారన్నారు. వేమన పద్యాలను వెలుగులోకి తీసుకొని వచ్చి అందులోని భావాన్ని తెలియజేసి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ఆయన ప్రేరణతో బ్రౌన్ శాస్త్రి కుటుంబ సభ్యులు గ్రంథాలయం కోసం ఎంతో పాటుపడుతూ సిపి బ్రౌన్ గ్రంధాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.తెలుగు భాషకు ఎంతో ప్రాచీన స్థానం ఉందని, తెలుగు భాష మాధుర్యం సంగీతం లాంటిదని పేర్కొన్నారు. యునోస్కో తెలుగు భాష అంతరించి పోతుందని తన నివేదికలో తెలిపిందన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగాలు సంక్షేమ కార్యక్రమాలకు పని చేస్తాయని తెలుగు భాష కోసం ప్రజలందరూ కృషిచేసి మనమే కాపాడుకోవాలని అన్నారు. తెలుగు భాషలో విద్యాభ్యాసం చేస్తే ఉద్యోగాలు రావని భ్రమలో నుంచి బయటికి రావాలన్నారు. నేను వీధి బడిలో చదువుకొని,ఏడవ తరగతిలో ఇంగ్లీష్ నేర్చుకున్నానని డిగ్రీ వరకు తెలుగు

2

పోలీసులను అడ్డుపెట్టుకొని ఎన్నికలు నిర్వహణ ప్రభుత్వం చేతకానితనం : ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :పోలీసులను అడ్డుపెట్టుకొని ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వ చేతకానితనాన్ని తెలియజేస్తోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విమర్శించారు. శనివారం కడప నగర శివార్లలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీటి సంఘాల ఎన్నికలు విషయంలో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తీరు తీవ్ర ఆక్షేపణీయమన్నారు. బిటెక్ రవి మాటలు సినిమా ను తలపిస్తున్నాయన్నారు. అప్ప ప్రజాస్వామ్యంగా సాగునీటి ఎన్నికలు జరిగాయన్నారు. ఎన్నికల్లో రైతులు పోటీ చేయాలంటే, ఎన్నికలు కోరుకునే వారైతే ప్రతి రైతుకు నో డ్యూస్ సర్టిఫికెట్ తప్పనిసరి అన్నారు. వీఆర్ఓలను అందుబాటులో పెట్టకుండా అందరిని

2

పులివెందులలో మీసం మెలేసిన మారెడ్డి..!!

సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుతమ్ముళ్లదే హవా.
రాజారెడ్డి రాజ్యాంగానికి కాలం చెల్లు
ఇకపై అన్నిటా విజయం మాదే
దమ్ము ధైర్యం ఉంటే కాస్కోండి
జగన్, అవినాష్‌లకు బిటెక్ రవి ఓపెన్ చాలెంజ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలో శనివారం నిర్వహించిన సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో తెలుగుతమ్ముళ్లు సత్తాచాటారు. ఈ విషయంతో పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి మీసం మెలేశాడు. ఇకపై అన్నిటా విజయం మాదేనని దమ్ము ధైర్యం ఉంటే కాస్కోండంటూ వైసీపీ అధినేత జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఆయన ఓ పెన్ చాలెంజ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ కంచుకోటను బద్దలు కొట్టామన్నారు. అంతేకాదు దశాబ్దాల వైఎస్ కుటుంబ సభ్యుల అవినీతి సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకిలించామన్నారు. పులివెందుల గడ్డపై టిడిపి జెండా ఎగురవేస్తారా అని ఎదురు చూస్తున్న పులివెందుల ప్రాంత ప్రజల కలలను సాకారం చేశామని తెలిపారు. ఇంత వరకు నడచిన రాజారెడ్డి రాజ్యాంగానికి బదులు ప్రజాస్వామ్య పరిపాలన సాగుతుందని స్పష్టంచేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాసామ్యాన్ని ఖూనీచేశారని ధ్వజమెత్తారు. అధికారాన్ని పోలీసులను అడ్డుపెట్టుకుని సాగించిన దౌర్జన్యాలకు కాలం చెల్లిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా సుపరిపాలన అందిస్తున్న ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఇప్పుడు పోటీ చేసి గెలవాలని జగన్, అవినాష్‌రెడ్డిలకు మరోసారి సవాల్ విసిరారు. ఆనాడు మీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని మీప్రజాస్వామ్యం అంటే ఏందో మాకు చూపించారన్నారు. ఇష్టానుసారంగా లోకల్ బాడీ ఎలక్షన్లలో నామినేషన్ కూడా వేయకుండా పోలీసులను అడ్డం పెట్టుకుని చేశారని, ఈరోజు మీ జగన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్నే మేము పాటిస్తూ నామినేషన్లు కూడా వేయకుండా చేశామన్నారు. ఈ మాత్రం ఎలక్షన్లు ఎందుకు జరపాలా అని సిగ్గులేకుండా ఎంపీ మాట్లాడటం శోచనీయమన్నారు. ఎలక్షన్లలో గెలవలేని దద్దమ్మలు అని అన్నారు. మరి ఆనాడు మమ్మల్ని ఎలక్షన్లలో పాల్గొనకుండా చేసిన వాళ్లను దద్దమ్మలే అంటారు కదా..అని

2

జాతీయ లోక్ అదాలత్‌లో 6553 కేసులు పరిష్కారం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. శ్రీదేవి

విశాలాంధ్ర కడప జిల్లా బ్యూరో : జాతీయలోక్ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 6553 కేసులు పరిష్కరించి రూ.6,72,21, 635లను మొత్తము కక్షిదారులకు చెల్లించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. శ్రీదేవి పేర్కొన్నారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, అమరావతి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 20 బెంచీలు ఏర్పాటు చేశారు. కడపలో 5, ప్రొద్దుటూరులో 3, రాజంపేటలో 2, రాయచోటిలో 3, బద్వేల్‌లో 2,లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు, జమ్మల మడుగు,

2

పులివెందులలో మీసం మెలేసిన మారెడ్డి..!!

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. మీరు జరిపితే ఎలక్షన్లు జగన్ రెడ్డి ప్రజాస్వామ్యం ఈరోజు మేం జరిపిన ఎలక్షన్‌లో అప్రజా స్వామేమా.. అన్నారు. ఒక దద్దమ్మ లాగా ఎంపీ గారు మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి మీడియా వారితో ఇంకా మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు పోలీసులు అడ్డం పెట్టుకుని మమ్మల్ని నామినేషన్లు కూడా వేయనీలేదని సిగ్గుమాలిన మాటలు మాట్లాడారన్నారు.ఇప్పుడు నేను అదే అడుగుతున్న మీకు ఆనాడు దమ్ము లేకనే పోలీసులు అడ్డం పెట్టుకుని మమ్మల్ని నామినేషన్ కూడా వేయనీయలేదన్నారు. ఆ జగన్ రెడ్డి ప్రజాస్వామ్యం అంటే రుచి ముందు ముందు చూస్తావన్నారు. మీకు సవాల్ విసురుతున్న మీరు చూసిన ఆ బీటెక్ రవిని చూశారు. ఈరోజు కొత్త బీటెక్ రవిని ఇప్పుడు చూస్తున్న బీటెక్ రవి ని ఇకపై చూస్తారన్నారు. ఇప్పుడే చెప్తున్నా మీకు లోకల్ బాడీ ఎలక్షన్లలో మిమ్మల్ని పాల్గొననికుండా చూస్తానన్నారు. దమ్ముంటే కాస్కో ఇదే నా సవాల్.. ఆనాడు మేము అనుభవించిన క్షోభను నేడు మీరు కూడా అనుభవించాలని, కర్మ సిద్ధాంతం అందరికీ ఒక్కటే. మీ టైం దగ్గరికి వచ్చిందని ఈ బీటెక్ రవి వెళ్లే స్పీడ్‌ను అడ్డుకోలేరన్నారు. పులివెందుల నియోజకవర్గంలో వైయస్ కుటుంబ పాలనకు ముగింపు 20 ఏళ్లు పట్టింది అన్నారు. నాడు మీకు సరైన మొగుడు దొరకలేదని బీటెక్ రవి రూపంలో నేనే మీకు సరైన మొగుణ్ణి అని ఆయన విలేకరుల సమావేశంలోచెప్పారు. ఆనాడు మీరు చేసిన దౌర్జన్యాలను చూసి ఊరుకుండిపోయాము. ఇప్పుడు మీరు దద్దమ్మలు మా నాయకులు కార్యకర్తలు అందరూ హీరోలే. ఇకపై ఏ లోకల్ బాడీ ఎలక్షన్లలో కూడా మిమ్మల్ని పోటీ చేయకుండా చేస్తాం. ఇదే మా కార్యకర్తలు నాయకులు కోరుకునేదన్నారు. పులివెందులలోనే కాకుండా కడప జిల్లాలోనే వైఎస్ కుటుంబ సభ్యుల అవిసామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో పెకిలిస్తామన్నారు. ఇది ఒక ట్రైలు మాత్రమే సినిమా దండిగా ఉంది. కాస్కో ఎంపి గారు అంటూ సవాల్ విసిరారు. ఇంకా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మమ్మల్ని కంట్రోల్ చేస్తున్నాడు కాబట్టి ఈ చిన్న ట్రయల్ చూపించామని మా ముఖ్యమంత్రి మాకు ఫుల్ పవర్స్ ఇస్తే మీకు సినిమా చూపిస్తామని హెచ్చరించారు. ఆనాడే నేను పులివెందుల ఇంచార్జ్ తీసుకునేటప్పటికీ మా కార్యకర్తలకు ఒకటే మాట చెప్పాను పులివెందులలో మీసం మేలేసి నేను తెలుగుదేశం కార్యకర్తను చెప్పుకునే స్థాయికి తెస్తానన్నాను తెచ్చాను. ఈరోజు జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్ తీరు ప్రతి ఒక్కరూ మమల్ని సమర్థిస్తున్నారు. ఆనాడు వారు చేశారు ఈరోజు మీరు చేశారు. తప్పేముంది శభాష్ అంటున్నారు. 2005లో పులివెందుల మున్సిపల్ ఎలక్షన్లలో ఆనాడు తెలుగుదేశం బైక్ కట్ చేసింది మీ దౌర్జన్యాల వల్ల. ఈనాడు మీరు బాయ్ కట్ చేసేటట్లు చేసామన్నారు. ఈరోజు ఎంపీ అవినాష్ రెడ్డి తెలుగుదేశం నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారంటూ కలెక్టరుకు లేఖ రాయడం చూస్తుంటే మీ ఏడుపు గొట్టి మాటలు వింటుంటే మాకు శ్రవాణానందంగా ఉందన్నారు.. ఇన్ని సంవత్సరాల నుండి ఎన్నో పాపాలు చేశారు. మీ పాపాలు పండిన రోజులు దగ్గర పడ్డాయని మీకు అన్ని ఇంకా పెద్ద పెద్ద సినిమాలే చూపిస్తామని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు దేవిరెడ్డి సంజీవరెడ్డి, పులివెందుల తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేతకానితనం : ఎంపీ అవినాష్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మార్వో కార్యాలయంలో దాచారని, ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగింటే బీటెక్ రవిని రైతులు చొక్కా విప్పేవారన్నారు. ఖైదీలను బందించినట్లు వీఆర్ఓలను ఎమ్మార్వో కార్యాలయంలో ఎందుకు బంధించారో తెలియజేయాలన్నారు. అధికార పార్టీకి రైతులు ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. రైతులకు సంబంధించి ఈ క్రాఫ్ విధానం రద్దు చేస్తామని ఎందుకు రద్దు చేయలేదన్నారు. రైతులకు నో డ్యూస్ ఇవ్వకుండా అడ్డుకున్న దద్దమ్మవి నీవని, జమ్మలమడుగులో వీఆర్ఓలను దేవగుడిలో బందించినది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రైతులు పోటీ చేస్తే ఓడిపోతామని వీఆర్ఓ లను బందించిన చరిత్ర బీటెక్ రవిదని మండిపడ్డారు.

6553 కేసులు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పులివెందల, కమలాపురంలలో ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. శ్రీదేవి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవలసిందిగా కక్షి దారులను కోరా రు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్. వెంకటేశ్వరరావు, నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దిన బాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.ప్రవీణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే.ప్రత్యూష కుమారి, ఎక్సైజ్ కోర్టు జడ్జ్ జె.హేమ స్రవంతి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జే.నందిని, కడప బార్ అసోసియేషన్ బార్ ప్రెసిడెంట్ జి. గుర్రప్ప, సీనియర్, జూనియర్ న్యాయ వాదులు, కక్షిదారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకున్నారు. ఈ సందర్భంగా లోక్అదాలత్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై మక్కువ పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మీడియం లోనే చదువుకొని భారత ఉన్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశామన్నారు. మాతృభాష ఎంత అవసరమో వేరే భాషలు కూడా ఉద్యోగరీత్యా అవసరమేనని అయితే తెలుగు భాషను నిర్లక్ష్యం చేయరాదన్నారు. మాతృభాష తెలుగులో వ్యాకరణాలు చందస్సులు నేర్చుకుంటే ఏ భాషనైనా నేర్చుకోవడం సులభతరం అన్నారు. ఆంగ్ల భాష నేర్చుకుంటే మేధావులు అవుతారన్న అపోహలను నమ్మొద్దు అన్నారు. బ్రిటిష్ కాలంలో వ్యాపారాల కోసం మేకాలె విద్యా విధానాన్ని తీసుకొని వచ్చి గుమస్తాలను తయారు చేశారన్నారు. ఉద్యోగానికి భాషకు సంబంధం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాష విద్యా విధానాన్ని ప్రోత్సహించాలన్నారు ఇందుకోసం వరద ప్రవాహం నుండి చేప పిల్లలు కొట్టుకుపోకుండా ఒడ్డున పడేస్తున్న చిన్న కోతి పిల్లను ఉదాహరణగా ఆయన చెప్పుకొచ్చారు. అలాగే మాతృభాషలో విద్యాభ్యాసం ఉండకూడదనే 1985లో తీసుకొచ్చిన జీవోను సుప్రీంకోర్టులో ఉన్న స్పెషల్ లీవ్ పిటిషన్ ఉపసంహరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరానన్నారు. తెలుగు రాష్ట్ర విభజన సమయంలో తెలుగు యూనివర్సిటీకి ఎన్నో ఇబ్బందులు ఏర్పడ్డాయని. భాషాభివృద్ధికి కేంద్రాలుగా నిలుస్తున్న కడప వంటి ప్రాంతంలో తెలుగు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగు భాష కోసం ఎంతో కృషిచేసి తెలుగు యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేశారన్నారు. తెలుగు భాషను అభివృద్ధి చేసుకొని జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

విద్యా, పరిపాలనలో తమిళనాడు కర్ణాటక మహారాష్ట్రలలో వారి మాతృభాష కోసం ఏ విధంగా కృషి చేస్తున్నాయో అదేవిధంగా మన తెలుగు రాష్ట్రాలు తెలుగు మాతృభాష కోసం కృషి చేయాలన్నారు. తెలుగు భాష అభివృద్ధికి ప్రభుత్వాలపై ఆధారపడకుండా ప్రజలందరూ కృషి చేయాలన్నారు. కొద్ది మంది పిల్లలు తెలుగు భాషలో వారి పేరు కూడా రాయలేని పరిస్థితుల్లో ఉన్నారని తల్లిదండ్రులు తమ ఇంటిలో తెలుగులో మాట్లాడే విధంగా పిల్లలను ప్రేరేపించాలన్నారు. జపాన్ జర్మనీ ప్యారిస్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వారి మాతృభాషకే ఎక్కువ ప్రాధాన్యమిస్తారని తెలుగులో మాట్లాడడానికి సిగ్గుపడాల్సిన పని లేదన్నారు.విద్యార్థులు తెలుగు పద్యాలు తెలుగు శతకాలు వ్యాకరణాలు నేర్చుకోవాలన్నారు. తెలుగులో వ్యాసాలు రాయడం అలవరుచుకోవాలని అన్నారు. తెలుగు భాష మనుగడకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగు భాష పై ప్రేమతో తెలుగు వైభవం కార్యక్రమానికి ఇక్కడికి చాలామంది వచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ మొదటిసారి సిపి బ్రౌన్ గ్రంథాలయానికి రావడం ఆనందంగా ఉందన్నారు. నా మాతృభాష తెలుగు కానప్పటికీ తెలుగు భాషను నేర్చుకొని తెలుగులో మాట్లాడుతున్నానన్నారు. జిల్లాలోని ప్రముఖ దర్శనీయ ప్రాంతాలైన గండికోట దేవుని కడప దర్గాలాగా సిపి గ్రంథాలయాన్ని కూడా ప్రజలు సందర్శించాలన్నారు. సిపి బ్రౌన్ తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అందులో భాగంగా మనూ స్క్రిప్ట్, వేమన పద్యాలు, కడప వాల్యూమ్స్‌లను భద్రపరిచి తెలుగు భాష చరిత్రకు వినలేని సేవలందించారన్నారు. సిపి బ్రౌన్ తన సంపాదన అంతటిని తెలుగు భాష కోసం ఖర్చు చేశారన్నారు సిపి బ్రౌన్ ఇంగ్లాండ్ వెళ్లే సమయానికి 50,000 అప్పు కూడా ఉందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. టెక్నాలజీ లేని సమయంలో తాళపత్ర గ్రంథాలను తెలుగు వ్యాకరణాలను భద్రపరిచి ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలిచారన్నారు. తెలుగు పై మక్కువ పెంచుకున్న సిపి బ్రౌన్ యువతకు ఆదర్శప్రాయుడన్నారు. సి పి బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గ్రంథాల సభ్యులు మాట్లాడుతూ పి బ్రౌన్ గ్రంథాలయం యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో ఉందని, రాష్ట్రస్థాయి సలహా మండలిని ఏర్పాటు చేసి స్వయం ప్రతిపత్తి కల్పించి సిపి బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సిపి బ్రౌన్ లైబ్రరీని కూడా దర్శనీయ ప్రాంతంగా గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే తంజావూర్ ఉన్న ప్రాచీన పురాతన తెలుగు గ్రంథాల కాపీలను ఇక్కడికి తీసుకురావడానికి సహకారం అందించాలని కోరారు.అనంతరం సిపి బ్రౌన్ గ్రంథాలయంలోని తాళపత్ర గ్రంథాలను పరిశీలించారు. జిల్లాలో మంచి మార్కులు సాధించి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన జ్ఞాపకాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ముందుగా ఆయన బ్రౌన్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్ర్యమంలో భారత సుప్రీంకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి వెంకటరమణ భార్య శ్రీమతి శివ మాల,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీదేవి,బ్రౌన్ శాస్త్రి కుమారుడు విజయభాస్కర్,పిచ్చయ్య చౌదరి, వైవియూ విద్యాలయం ప్రొఫెసర్ పుట్టా పద్మ, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,కడప ఆర్డీవో జాన్ ఐర్విన్,నగర ప్రముఖులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట బోయినపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాజంపేట :అన్నమయ్య జిల్లా,రాజంపేట కొత్త బోయినపల్లి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అతి వేగంతో యువకులు ప్రమాదాల బారినపడి ప్రాణాల కోల్పోవడం చాలా బాధకరంగా ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు మంత్రివర్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లాకు రాక

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈనెల 15వ తేదీన అన్నమయ్య జిల్లా, రాయచోటికి రానున్నారు. ఆదివారం ఉదయం 6:30 గంటలకు విజయవాడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి మధ్యాహ్నం 12:30 గంటలకు రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. అనంతరం మంత్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఇది ప్రజా విజయం..టిడిపి అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలో శనివారం జరిగిన చెరువు సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ప్రజా విజయమని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శేఖర్ రెడ్డి వెల్లడించారు స్థానిక హోటల్ లో ఒంటిమిట్ట చెరువు సాగునీటి సంఘ చైర్మన్ గా ఎన్నికైన పాటూరు గంగిరెడ్డిని గంగ పేరూరు సాగునీటి సంఘ మెంబరగా ఎన్నికైన ఎన్నికైన నంద్యాల వెంకటేశును సన్మానించారు అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్దదైన ఒంటిమిట్ట చెరువుకు పాటూరు గంగిరెడ్డి చైర్మన్ ఎన్నికగావడం హర్ష నియం మన్నారు గంగిరెడ్డి విజయం కాకుండా ఎన్ని కుట్రలు చేసినా అన్నిటిని ఎదుర్కొని విజయం సాధించడం హర్షిని యంమన్నారు పాటూరు గంగిరెడ్డి మాట్లాడుతూ చైర్మన్ గా ఎన్నికయ్యడం పట్ల రైతులకు ప్రాదేశిక నియోజకవర్గం అందరికీ ధన్యవాదాలు తెలిపారు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు బాలరాజ్ శివరాజు భాను ప్రకాష్ రాజుటిడిపి నాయకులు పాల్గొన్నారు.

మైదుకూరు పురపాలక సంఘం, YSR జిల్లా

ఆర్.ఓ.సి. నెం. /2024/ఇ1 **టెండర్ నోటీసు** తేది: 13.12.2024.

విషయం: మైదుకూరు పురపాలక సంఘము ఈ క్రింది తెలిపిన వాటిని చేయుటకు గాను

1) మైదుకూరు పురపాలక సంఘ పరిధిలో గల నాలుగు రోడ్ల కూడలి నందు 7 అడుగుల ఎత్తు గల శ్రీ కృష్ణ దేవరాయల కాంస్య విగ్రహం ఏర్పాటు చేయుటకు గాను.
2) మైదుకూరు పురపాలక సంఘ పరిధిలో గల నాలుగు రోడ్ల కూడలి నందు 100 అడుగుల ఎత్తు గల భారత జాతీయ జెండాను ఏర్పాటు చేయుటకు గాను.

కావున పై తెలిపిన సదరు వాటిని అత్యవసర రీత్యా చేయుటకు గాను నోటీసును తయారు చేయడమైనది.

కమీషనరు,
మైదుకూరు పురపాలక సంఘము.

బిటెక్ రవికి అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల నియోజకవర్గంలో సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కావడం పట్ల టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవికి అభినందనలు వెల్లువయ్యాయి. ఈ క్రమంలో స్థానిక టిడిపి కార్యాలయంలో టీడీపీ బిటెక్ రవిని పులివెందుల మున్సిపాలిటీ మైనార్టీ నాయకులు మైనార్టీ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ భాష, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

మీడియాపై దాడి సహేతుకం కాదు: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: మీడియాపై దాడి చేయడం సహేతుకం కాదని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు వేలూరు శ్రీనివాసులు రెడ్డి. బాలం సుబ్బరాయుడు. కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. వేములలో రెండురోజుల క్రితం పాత్రికేయులపై దాడి చేయడాన్ని వారు ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పాత్రికేయులపై దాడులు అధికమయ్యాయన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి మనుగడ కష్టమన్నారు. వేములలో ఓ కార్యక్రమానికి కవరేజ్‌కు వెళ్ళిన పాత్రికేయులపై టిడిపి రాజకీయ నాయకులు దాడి చేయడం హేయమైన చర్యని అన్నారు. నాలుగు రోజుల క్రిందట తెలంగాణలో టి.వి9 రిపోర్టర్ పైన మోహన్ బాబు దాడి చేయడం సర్వత్ర విమర్శలకు గురైన విషయం తెలిసిందేనన్నారు. ఆ దాడి మరువక ముందే మరో దాడి జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రాంతాలకు , రాజకీయాలకు అతీతంగా ఏ పాత్రికేయుడి పై దాడి చేయడం మంచిది కాదన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిచే పాత్రికేయులు కొన్ని సందర్భాల్లో కొన్ని ప్రభుత్వ విధానాలకు మద్దతు పలికినప్పటికీ పాత్రికేయులపై దాడి చేయడం ఆమోదించదగ్గ విషయం కాదన్నారు. పాత్రికేయులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మున్నూరు చెరువు కమిటీ చైర్మన్‌గా నారదాసు రామచంద్రయ్య

ఎన్డీఏ కూటమి నాయకుల అభినందనలు

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట నియోజకవర్గం మన్నూరు గ్రామానికి చెందిన నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు శనివారం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మన్నూరు చెరువు కమిటీ చైర్మన్ గా నారదాసు రామచంద్రయ్య, వైస్ చైర్మన్‌గా తెలుగుదేశం అభ్యర్థి బాలరాజు కృష్ణంరాజు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సభ్యులు విజయం సాధించడంతో రాజంపేట జనసేన పార్లమెంట్ ఇన్చార్జి ఎల్లటూరి శ్రీనివాసరాజు గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మన్నూరు గ్రామానికి చెందిన పెద్దలు,యువత సహకారంతో ఘన విజయం చేకూరిందని అభ్యర్థులు తెలిపారు. అనంతరం గెలుపొందిన కమిటీ సభ్యులను పూలమాలవేసి శాలవాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, అనుములగుండం మనోహర్, కడియాల శ్రీను, బి.బాలరాజు కృష్ణంరాజు, మావిళ్ల రవి, వజ్ర నరసింహులు, గుణకల చిన్న, ఇడిమడకల కుమార్, అనుమలగుండం విజయ్ కుమార్, పోకల ప్రభాకర్, కొండయ్య, పోకల సుధాకర్, నారదాసు మధుబాబు, నారదాసు మణి, ఇడిమడకల ప్రభాకర్, ముమ్మడి చిన్నయ్య, అనుమలగుండం రామయ్య, అనుమలగుండం లక్ష్మయ్య, నారదాసు రవికుమార్, బాబు, నారామణి, మావిళ్ల చిన్నమల్లి, బండారు పెద్ద సుబ్బరాయుడు, వరకూటి మద్దిలేటి , కడిమిళ్ళ రమణ రాజు,అనుమలగుండం నాగరాజ, నారదాసు బాలవెంకటయ్య,ఈశ్వరయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అరాచకాలకు నిరసనగా ఎన్నికల బహిష్కరణ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఉందా కూటమి ప్రభుత్వం తీరుతెనులను ప్రజలే గమనించాలని, ప్రజలను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కోరారు, గత కొన్ని రోజులుగా మహిళలపై దాడులు జరిగితే కూటమి ప్రభుత్వానికి సీమ కొట్టినట్టుగా లేదని, నేడు జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలను ఎన్నికల నియమాలను తుంగలో తొక్కుతూ నియోజకవర్గంలో 60 నీటి సంఘాలు ఉంటే సరైన సమాచారాన్ని, నియమావళిని పాటించకుండా అడ్డదారిలో అన్ని సొంతం చేసుకోవడం ప్రజా స్వామ్యానికి మంచిది కాదన్నారు. కఈ పద్ధతిని నిరసిస్తూ నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నామని, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, కూడా మాజీ చైర్మన్ సింగసాని గురుమోహన్, సరిటాల మౌలాలి, పుత్త శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 6వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్ : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ,పెస్ట్ కంట్రోల్ విభాగాల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటిలు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ 6వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఇలాంటి డిప్యూటీ సెక్రటరీ కెసి బాదుల్లా, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి. మాట్లాడుతూ. మెడికల్ విభాగంలో ఏఐటీయూసీ అనుబంధంగా కార్మిక చట్ట ప్రకారం హెచ్-52 గా రిజిష్టర్ చేయబడిన ఏకైక కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అప్పటి నుండి సంఘం సాగిస్తున్న నిరంతర పోరాటాల కృషి ఫలితంగా ఈనాడు మనం సాధించుకొన్న ఔట్సోరింగ్ సిబ్బందికి 35 సెలవులకు సాధించుకోవటం సంఘానికి గర్వకారణమన్నారు. శానిటేషన్ సిబ్బందికి రూ.16 వేలు వేతనం, ప్రావిడెంట్ ఫండ్, కార్మిక భీమా, వారాంతపు విశ్రాంతి దినములతోపాటు జాతీయ పండుగ సాధారణ సెలవులు వంటి సౌకర్యాలు దశలవారి పోరాటాల ద్వారా అమలు చేసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వ కాలంలో పోరాడి సాధించుకున్న జీవో 549 ప్రకారం 16 వేలు వేతనం చెల్లించటం లేదని కార్మికుల వాటా, యజమాని వాటా 16 వేలలోనే మినహాయించటం పి.ఎఫ్.చట్ట వ్యతిరేకం అయినా వేతనానికి సరిపడా పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. మెజారిటీ ఏజెన్సీలు సక్రమంగా చెల్లించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో చాలా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యాధికారులు ఏజన్సీల నిర్లక్ష్యం వలన రూ.9 వేలు, 10 వేలు,10700, 11200 మరికొన్నిచోట్ల రూ.11859, రూ 12400, రూ13200 చొప్పున వివిధ రకాలుగా వేతనాలు చెల్లించటం జరుగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల ప్రకారం ప్రస్తుతం మున్సిపాలిటి కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు చెల్లించాలని, ఆప్కోస్లో చేర్చి రూ. 26 వేలు కనీస వేతనం సాదించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఎ.పి. న్యూ సైంటిఫిక్ శానిటేషన్ పాలసీ 2015 క్రింద ఉన్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బంది అందరికి సమాన వేతనంగా 16 వేలు అమలు జరిపించుకోవలసి ఉన్నది. వైద్యారోగ్య శాఖలోని ఔట్సోర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బంది అందరూ ఈ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పుష్పహీరో అల్లు అర్జున్ అరెస్టు బాధకరం

విశాలాంధ్ర-రామాపురం : ఇటీవల విడుదలైన పుష్ప-2 సినిమాను తన కుటుంబ సభ్యులతో చూడటానికి వచ్చిన హీరో అల్లుఅర్జున్ ఆయన అభిమానులు ఒకసారిగా ఆయన చూడడానికి ఎగబడ్డారు.దీంతో ఒకసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం బాధాకరమని అయితే ఆమె కుటుం బానికి అన్ని విధాలు ఆదుకుంటామని ఆయన చెప్పారన్నారు. అయితే ఈ సంఘటన గురించి చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి శుక్రవారం ఆయన నివాసంలో ఉండగా ఇంటిలోకి వెళ్లి ఆయనను అరెస్టు చేయడం చాలా బాధాకరమని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వల చెరువు గ్రామ సర్పంచ్ భర్త మాదరాసు శివయ్య అన్నారు. ఈ సంద ర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సినిమా హీరో అల్లు అర్జున్‌ను తన సినిమాలు విడుదలైన వెంటనే కుటుంబ సభ్యులతో దాదాపు 20 సంవత్సరాల నుంచి చూసేవాడని ఇలాంటివి ఎప్పుడు జరగలేదన్నారు. ఆయనకు అభిమానులు అంటే చాలా గౌరవిస్తారని ఆయన తెలిపారు. అనవసరంగా కేసు పెట్టడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-కలసపాడు : మండలంలో ఆరు సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు తహ సీల్దార్ మధురవాణి తెలిపారు. ఈ ఎన్నికల్లో డైరెక్టర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు టీడీపీకి చెందిన మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తడుకు చెరువు సాగునీటి సంఘానికి చైర్మన్‌గా గంగసాని వెంకటరెడ్డి వైస్ చైర్మన్‌గా షేక్ బాలాయపల్లి అమీన్ బీ రాచ్చెరువు సాగు నీటి సంఘానికి చైర్మన్‌గా అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి వైస్ చైర్మన్‌గా అక్కిశెట్టి శివ ప్రసాద్, రెడ్డిపల్లి చెరువు సాగునీటి సంఘానికి చైర్మన్‌గా పి.పీరయ్య వైస్ చైర్మన్‌గా సి.రమేష్, ముదిరెడ్డిపల్లె చెరువు సాగునీటి సంఘానికి చైర్మన్‌గా, డి.గుర్విరెడ్డి వైస్ చైర్మన్‌గా జి.సుబ్బారెడ్డి కలస పాడు, చెరువు సాగునీటి సంఘానికి చైర్మన్ గా కొత్త పల్లె రంగా రెడ్డి వైస్ చైర్మన్‌గా వావిల్ల గురవయ్య, శంఖవరం చెరువు సాగునీటి సంఘానికి చైర్మన్‌గా వి.వెంకటయ్య వైస్ చైర్మన్‌గా గాలి రామయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహశీల్దార్ మధురవాణి తెలిపారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోటీకి దూరంగా ఉండటం వలన తెదేపా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులూ జరగ కుండా ఎస్ఐ మద్దిలేటి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు లింగాలలో కాశినాయన ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: లింగాల పంచాయతీ పరిధిలోని వనం భావి శివాలయం వద్ద ఆదివారం సద్గురు కాశి నాయన ఆరోధ మహొత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం 6.30 గంట నుంచి గంగా హారతి, జ్యోతులు ఎత్తబడును. ఉదయం 8 గంటల నుంచి అన్నదానం, ఉదయం 10 గంట నుంచి తాళాల భజన, చెక్కల భజనలుంటుందన్నారు. అలాగే రాత్రి 7 గంటలకు పంచ రత్నాలు సత్యహరిచంద్ర నాటకం నుంచి అడవి సీను, వారణాసి, కాటిశీను అదేవిదంగా చింతామణి నాటకం నుండి భవాని సీను, గయోపాఖ్యానం నుండి యుద్ధసీను అను పౌరానిక నాటక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. నాటకానికి ముందు మయసభ ఘట్టం నుండి సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి(ఎస్సీ ఎస్సార్) దుర్యోదనుడి పాత్ర (ఏకపాత్రబినయం) రాత్రి 9 గంటలకు నెల్లూరు సాయి ఈవెంట్స్ వారిచే సంగీత విభావరి (ఆర్కెస్ట్ర), ఉదయం 9గంటల నుంచి సీనియర్ వృషభ రాజులచే బండలాగుడు పోటీలు ఉంటాయని తెలిపారు. వేడుకలకు కుటుంబ సమేతంగా తరలి రావాలని వారు ఆకాంక్షించారు.

బండలాగుడు పోటీల బహుమతుల వివరాలు

కాశి నాయన ఆరాధన మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీల బహుమతుల వివరాలను గ్రామ పెద్దలు వెల్లడించారు. మొదటి బహుమతి రూ. 70వేలు, అలాగే ద్వితీయ రూ.50,వేలు, తృతీయ రూ. 40వేలు, నాల్గో బహుమతి రూ. 39వేలు, ఐదో బహుమతి రూ. 20వేలు, బహుమతి రూ. 10వేలు చొప్పున అందజేస్తామని వారు ప్రకటించారు. ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటాయని వారు వెల్లడించారు.

ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలో చిట్లూరు పెద్ద చెరువు, కల్పనాయని చెరువు పెద్ద చెరువు, హసనాపురం పెద్ద చెరువు నీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని రామాపురం ఎన్నికల అధికారి రామాంజనేయులు, రామకృష్ణుడు, జాషువా, నాగమణి తెలిపారు. హసనాపురం నీటి సంఘం అధ్యక్షునిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా బుడిన్ సాబ్, చిట్లూరు నీటి సంఘం అధ్యక్షునిగా గాలి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా సింపిలి సుబ్బరాయుడు, కల్పనాయని చెరువు నీటి సంఘం అధ్యక్షునిగా రౌతు సరోజ, ఉపాధ్యక్షుడిగా నారాయణరెడ్డిలు ఎన్నికయ్యారని వారికి డిక్లరేషన్ పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగసుబ్బారెడ్డి, సహదేవరెడ్డి, పప్పిరెడ్డి, హరినాధ రెడ్డి, గాలివీటీ సురేందర్ రెడ్డి, మార్పురి చెన్న కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, దేవదర్శన్ రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్, భవనం వెంకటరామిరెడ్డి, సహదేవ రెడ్డి, తుమ్మల ఓబులేష్, దిలీప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

ఆయకట్టు ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర - కడప : గోపవరం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ఆయకట్టు ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. మండలంలో 10 చెరువులకు సంబంధించిన ఆయకట్టు ఎన్నికలను శనివారం నిర్వహించారు. ఇందులో బెడుసు పల్లె బలరామిరెడ్డి కాలువ పల్లె పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డి,ఏటి కాలువ అధ్యక్షులు జయరాం గోపవరం రామచంద్రారెడ్డి బేతాయపల్లె సుబ్బారెడ్డి చెన్నవరం ప్రతాపరెడ్డి టి సంద్రపల్లె సత్య నారాయణ రెడ్డి రామాపురం సుధాకర్ రెడ్డి బ్రాహ్మణ పల్లె లగ్గా రమణయ్య మడకలవారిపల్లె గంగిరెడ్డి ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రతిష్టమైన పందోబస్తుని పోలీసులు ఏర్పాటు చేశారు. ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ప్రశాంతంగా చెరువు ఆయకట్టుకు సంబంధించిన ఎన్నికలు ముగిశాయి.

రాజీ మార్గమే రాజమార్గం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : రాజీ మార్గమే రాజమార్గమని లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జి షేక్ ఫైజాన్నిసా పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పరిస్కారం కాని సివిల్ కేసులు, బ్యాంకర్ల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించని మొండిబకాయిలు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని కోర్టు వర్గాలు తెలిపారు. 83 కేసులు గాను రూ.7,64,840 నగదు పరిష్కారం అయినట్లు తెలిపారు. గ్రామాలల్లో భూ తగాదాలు, చిన్న చిన్న గొడవలు, ఇంటి స్థలాలు సమస్యలు గ్రామంలోనే పరిష్కరించుకోవాలని ప్రతిసారి పోలీసు స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగవద్దని కక్షిదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు ఎం. ఎల్. రామచంద్రారెడ్డి, రెడ్డెన్న, చెన్నక్రిష్ణయ్య, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

16న తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈనెల 16న నియోజకవర్గంలోని చిట్వేల్ మండల తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,రైతు సంఘం నాయకులు తిప్పన ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం చిట్వేల్‌లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాటాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహాశీల్దార్ మోహనకృష్ణ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సమస్యలు పరిష్కరించకుండా వారి పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణదారుల చెరలో ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు పేదల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తహాశీల్దారు నిర్లక్ష్యానికి నిరసనగా 16 వ తారీఖున వేలాది మందితో ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

ప్రశాంత వాతావరణంలో నీటి సంఘం ఎన్నికలు

టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవం..పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండలంలో మూడు నీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి .అందులో అరవీడు లోని కుశావతి ప్రాజెక్టు, గాలివీడు పెద్ద చెరువు, తలముడిపి పెద్ద చెరువు ఎన్నికలు జరిగాయి.వైసిపి అధిష్టానం నీటి సంఘం ఎన్నికలను బహిష్కరించడంతో వారు ఈ ఎన్నికలలో పాల్గొనలేదు. ఉదయం 9 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. ఒక్కొక్క నీటి సంఘానికి 6 మంది సభ్యులను ఎన్నుకోవడం అందులో ఆరు మంది కలిసి ఒకరిని అధ్యక్షునిగాను మరొకరిని ఉపాధ్యక్షుడుగా ను ఎన్నుకోవడం జరిగింది. కుషావతి నీటి సంఘం అధ్యక్షునిగా ఎం శ్రీనివాసలురెడ్డి, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ పీర్.గాలివీడు పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షునిగా చక్కా రామాంజులు,ఉపాధ్యక్షునిగా గొట్లమిట్ట కృష్ణారెడ్డి, తలముడిపి నీటి సంఘం అధ్యక్షునిగా ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా మహేశ్వర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.మొత్తం 6 మంది సభ్యులు అధ్య క్షులు ఉపాధ్యక్షులు టిడిపి మద్దతు దారులు ఎన్నికయ్యారు. నీటి సంఘం ఎన్నికలను మంత్రి మండిపల్లి రామప్రసాద్రెడ్డి సోద రుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి పోలింగ్ ఆఫీసర్లు, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.సాగునీటి సంఘం ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రామకృష్ణ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, వారి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదల సంక్షేమం భూపేష్‌తోనే సాధ్యం :టీడీపి రాష్ట్ర నేత సూర్యాపేద్దిరాజు యాదవ్

విశాలాంధ్ర -మైలవరం : పేదల సంక్షేమం జమ్మలమడుగు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి భూపేష్ తోనే సాధ్యపడుతుందని టీడీపి రాష్ట్ర న్యాయ విభాగం కార్యవర్గ సభ్యులు వేంపలాకు సూర్యాపేద్ది రాజు యాదవ్ అన్నారు. శనివారం ఉదయం టీడీపి కార్యాలయంలో మాట్లాడుతు నియోజకవర్గంలోని 47 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయానిది ద్వారా రూ.34,25,229 చెక్కులను లబ్ధిదారులకు భూపేష్ అందించినట్లు తెలిపారు. మండలంలోని వద్దిరాల గ్రామానికి చెందిన సట్కారి పెద్దఓబులేసుకు రూ.76,500, అరెళ్ల సుంకమ్మ రూ.46760లను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా చెక్కులను అందించామన్నారు.ఈ సందర్భంగా పేద బడుగు బలహీన వర్గాలకు భూపేష్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు భూపేష్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నేతలు నిలికంత రెడ్డి, గురువయ్య యాదవ్, అల్లంరాజు గంగాధర్ యాదవ్,బాలరాజు యాదవ్,లక్షన్న యాదవ్, హరి యాదవ్,ఆరెళ్ల సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊటుకూరు చెరువు అధ్యక్షులుగా నామ హరినాథ్

విశాలాంధ్ర-రాజంపేట:మండల పరిధిలో నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలలో ఊటుకురు చెరువు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నామ హరినాథ్, ఉపాధ్యక్షులుగా మలిశెట్టి చెంగమ్మను ఏకగ్రీవంగా ఆయకట్టు రైతులు ఎన్నుకున్నారు. అలాగే సభ్యులు కంబయ్యగారి శివయ్య, మల్లెం సుబ్బయ్య, గుర్రంకొండ నరసింహులు, జాజాల రామ్మూర్తిలు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఊటుకురు అధ్యక్షులు నామ హరినాథ్ మాట్లాడుతూ ఊటుకురు ఆయకట్టు కింద వందల ఎకరాలు ఉన్నాయని వాటికి సకాలంలో నీరు అందించేలా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. చెరువుకు గత కొన్ని సంవత్సరాలుగా పూడికతీకపోవడంతో చెరువు లోతు తగ్గిందన్నారు. చెరువు కట్టను పటిష్టం చేయడంతో పాటు చెరువు కావాల్సిన అభివృద్ధి పనులు చేపట్టి ఆయకట్టు రైతుల ముఖంలో ఆనందం చూడాలన్నదే తన కోరిక అన్నారు. తనకు మద్దతు తెలిపిన కూటమి అది నాయకులకు,నాయకులకు,గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఒంటిమిట్ట మండలం చెరువు సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల హవా

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలో శనివారం జరిగిన చెరువు సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు దీంతో కూటమి అభ్యర్థులు సంబరాల్లో మునిగిపోయారు. ఒంటిమిట్ట చెరువు సాగు నీటి సంఘాల ఎన్నికల్లో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది పోలీసులు జోక్యంచేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు ఒంటిమిట్ట చెరువుకు సాగునీటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి కత్తయానాదయ చేవెళ్ల బాలమునయ్య గుర్రంకొండ శ్రీనివాస్ ఏ గ్రీన్ గా ఎన్నిక చైర్మన్ అభ్యర్థి వాటర్ గంగిరెడ్డి చిన్నపోలు సుబ్బారెడ్డి పై భారీ మెజార్టీతో గెలుపొందాడు పల్లె గంగమ్మ బాబు సాహెబ్ పై విజయం సాధించారు పాటూరు గంగిరెడ్డి చైర్మన్గా వైస్ చైర్మన్ గా తెలుగుదేశం మద్దతుదారుడు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు కట్ట యానాదయ్యా గెలిపొందారు. మంటపల్లె చెరువు ఆయకట్టు సాగునీటి సంఘ చైర్మన్ గా అర్ధలూరుస్వర్ణమ్మ వచ్చేర్మెన్గా తొండూరు బాదుల్లా గంగ పేరూరు ఆయకట్టు సాగునీటి సంఘాల చైర్మన్గా కట్ట వెంకటరమణ వైస్ చైర్మన్గా నాగ సుబ్బారెడ్డి చింత రాజు పల్లె సాగునీటి సంఘం చైర్మన్ గారి కొండయ్య వైస్ చైర్మన్‌గా వెంకట మల్లయ్య టీడీపీ మద్దతుదారులుగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికపై రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్య టిడిపి నేతలు బొబ్బిలి రాయుడుబాల మునయ్య ఓపీనియన్ గురవయ్య మోదుగుల నర్సింహులు మామిళ్ళ రామకృష్ణ సుబ్రహ్మణ్యం కట్టా సుబ్బరాయుడు హర్ష వ్యక్తం చేశారు. తహ సిల్దార్ రవణమ్మ ఎన్నికలను పర్యవేక్షించారు.ఎస్ఐ శివప్రసాద్ బందోబస్తును పర్యవేక్షించారు.

నీటి సంఘం అధ్యక్షునిగా వెంకటయ్య

విశాలాంధ్ర - మైదుకూరు : తిప్పిరెడ్డిపల్లె గోడేరు చెరువు నీటి సంఘం అధ్యక్షునిగా పోతురాజు పెద్ద వెంక టయ్య ఉపాధ్యక్షుడిగా కసెట్టినరసిం హులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెదేపా మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చీకిరి చిన్న వెంకటసుబ్బయ్యఇరువురిని సన్మానించారు.ఈ కార్య క్రమంలో టీడీపీ నేతలు,కార్యకర్తలు పోతురాజు వెంకటయ్య కసిటి రామయ్య కొండిశెట్టి రామయ్య పోకల వెంకటప్రసాద్ డీలర్ మాదం నాగేశ్వరరావు గండికోట చెన్న కృష్ణయ్య బండి రామకృష్ణయ్య కోటయ్య గారి నడిపిగురప్ప కొండిశెట్టి పెద్ద సిద్దయ్య ఇందులో పాల్గొన్నారు.

నీటి సంఘం ఎన్నికల్లో విజేతలను అభినందించిన చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: సాగునీటి చెరువు సంబంధించి నీటి సంఘం ఎన్నికలలో గెలుపొందిన వారిని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అభినందించారు. పోలి చెరువు నీటి సంఘం ఎన్నికలలో విజయం సాధించిన చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు సభ్యులు చమర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ సాగునీటి సంఘం ఎన్నికలలో గెలుపొందిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో ప్రతి చెరువుకు జలకల ఉట్టిపడేలా ప్రత్యేక చర్యలు ప్రభుత్వం చేపట్టనుందని తెలిపారు. ప్రతి చెరువుకు సంబంధించి ఉన్న రైతులు పుష్కలంగా నీరు అంది మంచి పంటలతో సుభిక్షంగా ఉండాలన్నదే తెలుగుదేశం అభిమతమని ఆయన తెలియజేశారు. అనంతరం జగన్మోహన్ రాజును గెలుపొందిన నీటి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలి చెరువు చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ పసుపులేటి పెంచలయ్య, సభ్యులు కోనంకి మల్లికార్జున నాయుడు, చవన శంకరయ్యనాయుడు, కోవూరు పరశురాం నాయుడు, గురజాల రెడ్డయ్య నాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, కమ్మ సంఘం అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, రూరల్ అధ్యక్షులు గన్నె సుబ్బనరశయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, మల్లికార్జున నాయుడు, చైతన్య చౌదరి, టెక్స్మో మల్లికార్జున నాయుడు, రెడ్డయ్య నాయుడు, మేడికొండు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన సంబేపల్లి నీటి సంఘం ఎన్నికల అభ్యర్థులు

విశాలాంధ్ర-సంబేపల్లి : మండలంలో జరిగిన నీటి సంఘం ఎన్నికలు టీడీపీ బలపరిచిన అభ్యర్థులు ఏక గ్రీవంగా ఎన్నుకోబడ్డారు. శెట్టిపల్లి పెద్ద చెరువు నాగిరెడ్డి గారిపల్లె రేకులకుంట చెరువులకు జరిగిన నేటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు తాసిల్దార్ వెంకటేష్ ఎంపీడీవో రామచంద్ర ఇరి గేషన్ ఏఈలు శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికలకు సంబంధించిన ఈ ఎన్నికలకు సంబంధించి టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి ఆయన సోదరుడు మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి గారి పల్లె రేకులకుంట చెరువుకు సంబంధించి టిడిపి నేత మండిపల్లి సిద్ధారెడ్డి బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎంపికైన సభ్యులతో తెలుగుదేశం నాయకులు మిఠాయిలు పంచుకొని ఆనందపరచుకున్నారు ఎంపికైన అభ్యర్థులు తెలుగుదేశం నాయకులకు అభినందనలు తెలియజేశారు నీటి సంఘం ఎన్నికల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

డిక్లరేషన్ పత్రాలందచేసిన మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలో దిన్నెపాడు, చిన్నపోతుల వాండ్లపల్లిలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా నిర్వహించారు. దిన్నెపాడులో జరిగిన పెద్ద చెరువునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా రామ్మోహన్ రెడ్డిని, ఉపాధ్యక్షులుగా షేక్ దర్బార్ వలి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే చిన్న పోతులవాండ్ల పల్లి పెద్ద చెరువు నీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా చిన్న పోతుల శివగోపాల్‌ను ఉపాధ్యక్షులుగా తమ్మి చెట్టు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన సభ్యులకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, మండల టీడీపీ నేత యనమల మదన్ మోహన్‌లు ప్రశంసించి డిక్లరేషన్ పత్రాలు అందచేసారు. ఈ కార్య క్రమంలో ఎండివో రెడ్డయ్య, ఎంఇఓ2 వెంకట సుబ్బయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జయరాం, ధర్మరాజు, కావలి ఆంజ నేయులు, రఘు టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

చలో కడప జామియాతే ఉల్మాయేహింద్

బహిరంగ సభను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర చివరిలో ఉన్న జయరాజ్ గార్డెన్స్ వద్దన్న మైదానం నందు చల్లో కడప సభను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీనకార్యదర్ అమీర్ బాబు సంఘ సేవకులు సలావుద్దీన్ పిలుపునిచ్చారు ఆదివారం సాయంత్రం నా జరిగే బహిరంగ సభను జరిగే ప్రదేశాలని వారు తిలకించి ఏర్పాట్లను పరిశీలించారు. బహిరంగ సభను దాదాపు 5 లక్షల మంది హాజరు అవుతారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మాసూం సాహెబ్ ముస్లిం రాష్ట్ర అధ్యక్షులు అసరాఫ్ అలీఖాన్, కార్యదర్శి రఫీఖాన్,నగర ప్రముఖులు అబ్దుల్ రాయల్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి హవా

టిడిపి సీనియర్ నాయకులు మంచూరు హర్షం

విశాలాంధ్ర -అట్లూరు: చెరువు ఆయకట్టసాగు నీటి సంఘాల ఎన్నికల్లో తమ ఎన్డీయే కూటమి మద్దతు దారులు బద్వేల్ నియోజకవర్గంలోనిఅన్ని స్థానాలు కైవసం చేసుకున్నారని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్య నారా యణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన నివాసం బద్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై రైతులకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శన మన్నారు.

సాగునీటి ఎన్నికలలో కూటమి అభ్యర్థుల ఘన విజయం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శనివారం నిర్వహించిన సాగునీటి ఎన్నికలలో కూటమి నాయకులు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడ) ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాధనాయుడు, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అద్వర్యంలో కూటమి అభ్యర్థులు విజయం సాదించారు.ఎస్ ఉప్పరపల్లి ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా కొనిరెడ్డి కేశవరెడ్డి, ఉపాధ్యక్షులుగా రాఘవేంద్రరాజు, మాధవరంపోడు ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా కంచిరాజు సునీత, ఉపాధ్యక్షులుగా నాగల మంజుల, రెడ్డివారిపల్లి ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా సవరం రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఇరువూరి సిద్దయ్య, ఆనంతరాజుపేట బ్రహ్మణ ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా పసుపులేటి సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులుగా ఎద్దల గంగయ్య,చిన్నంగి ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా దేశ రాజ, ఉపాధ్యక్షులుగా ఆనంతగారి మణి, రామయ్యపాలెం ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా దండే సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా కోనేటి కంబారాయుడు, చియ్యవరం చాకిరేవుకోన ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా మద్దిన సుబ్బరాఘవులు నాయుడు,

ఉపాధ్యక్షులుగా గాలి అంకయ్య, పుల్లంపేట మండలంలోని దేవసముద్రం ట్యాంక్ పరిధిలో అధ్యక్షులుగా అకేపాటి చంగల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మారోతు గురుస్వామినాయుడులను ఆయకట్టు రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల అధికారుల నుండి డిక్లరేషన్ పత్రాలను అందుకున్నారు. కూటమి నాయకులు ముద్దపోలు రామసుబ్బయ్య,శ్రీకారం శివయ్య, మస్తాన్ రాయల్, సవరం మునీశ్వర, మునిపెంచల్ రెడ్డి, ధనంజయరాజు, నీలకంఠయ్య, నారాయణరాజు, సంజీవ్ గాంధీనాయుడు,చవన అంజి,అకేపాటి సుబ్రమణ్యంరెడ్డి, తల్లెం వేణుగోపాల్ రెడ్డి, మారోతు నాయుడు తదితరులు వ్యూహాత్మకంగా వ్యవహరించి గెలుపుకు కృషి చేశారు.గెలుపు కోసం కృషి చేసిన ఆయుకట్టు రైతులకు, కార్యకర్తలకు, నాయకులకు, కూటమి ముఖ్య నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

వైసీపీ నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకోండి

ఎమ్మెల్సీ గోవిందరెడ్డి వ్యాఖ్యలకు బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి ఖండన

విశాలాంధ్ర-బద్వేలు : బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన నీటి సంఘం ఎన్నికలలో కూటమి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవడం ప్రజలలో కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వా సానికి నిదర్శనమని టిడిపి బద్వేల్ సమన్వ యకర్త రితేష్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన తొలి ఎన్నికలు ఈ నీటి సంఘాల ఎన్నికలు అని గత ప్రభుత్వంలో మాదిరి జగన్ మోహన్ రెడ్డి రాజ్యాంగం ప్రకారం కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా, అత్యంత పారదర్శకంగా, ఎటువంటి కుట్రలకు తావు లేకుండా నిర్వహించబడినట్లు తెలిపారు.ఈ ఎన్నికలపై విపక్ష నేతలు అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని, ప్రజలలో తమకు ఎలాంటి మద్దతు లేదని తెలుసుకుని పోటీ చేసిన గెలవలేని పరిస్థితిలో ఎన్నికలను బహిష్కరించడం వారిపిరికితనానికి నిదర్శనమని విమర్శించారు.నీటి సంఘాల ఎన్నికలలో విజయం సాధించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ, ఈ విజయానికి కారణమైన కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

అల్లూరి ఓబయ్య హఠాన్మరణం బాధాకరం

మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల గ్రామపంచాయతీ రామాయపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సచివాలయ కన్వీనర్ అల్లూరి ఓబయ్య హఠాత్ మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన అమెరికా నుండి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా వైయస్సార్ ఫ్యామిలీకి అభిమానిగా ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ మారకుండా నిజాయితీగా నిలబడ్డ నాయకుడు అల్లూరి ఓబయ్య అని ఇప్పటి రాజకీయాలలో అవసరాల కోసం పార్టీలు మారడం, మోసాలు చేయటం, మాటలు చెప్పడం ఇప్పటి రాజకీయాల్లో చలామణి అవుతున్నాయి అని అన్నారు.నాకు ముఖ్య అనుచరుడుగా నా వెంట ప్రతి కార్యక్రమానికి హాజరుకావడం వైయస్సార్ పార్టీ అంటే ఎంతో అభిమానంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని నేను అమెరికాకు పోయే ముందు రోజు నాతో పర్సనల్‌గా మాట్లాడారు అని గుర్తుచేసుకున్నారు. ఎవరికి ఏ బాధ వచ్చిన వారి సమస్యను నా దగ్గరికి తీసుకొని వచ్చేవారని, ఒక నమ్మకం కలిగిన వ్యక్తిని పోగొట్టుకోవడం వ్యక్తిగతంగా నాకు కూడా తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటున్నానని ఆయన కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ర్యాలీ

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐకి ఎంత పత్రం అందజేత

విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉన్నటువంటి జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరెడ్డి, రాజంపేట ప్రెస్ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. శనివారం జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వర్కింగ్ జర్నలిస్టులపై దాడులు నిరసించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేముల మండల కేంద్రంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్కు వెళ్లిన జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమని, దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పట్టణ సీఐ ఎల్లం రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాజంపేట కమిటీ సభ్యులు అప్పారావు,సుబ్బ నరసింహులు, విక్రమ్, గణేష్, రవిచంద్ర ప్రసాద్, రామ్మోహన్, కళ్యాణ్, రాయలు, మందా శివయ్య, ఓబులేసు, అలీ షేర్, సునీల్, శ్రీహరి, వెంకట సుబ్బయ్య, దుర్గయ్య, దివాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-గాలివీడు: పులివెందుల నియోజకవర్గం, వేముల మండల కేంద్రంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమని, దాడికి పాల్పడిన వారిపై హత్యా యత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మండల పాత్రికేయులు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడికి నిరసనగా శనివారం మండల డీటి శ్రీధర్ రెడ్డికు వినతి పత్రం సమర్పించారు. మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కవరేజ్‌కు వెళ్లిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు వచ్చిన వారు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడం దుర్మార్గం అన్నారు. అంతేకాక కెమెరాలను, సెల్ ఫోన్లను కూడా లాక్కొని పగులగొట్టారన్నారు. అనంతరం జర్నలిస్టులను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళారన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడిచేసిన వారిపై కేసు పెట్టి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు మీడియా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

ఐఈఈఈ టెన్ కాన్ పాల్గొన్న మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగములో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సి. కుమార్ సింగపూర్‌లో ఐదవ సారి జరిగిన ఐఈఈఈ టెన్ కాన్ 2024 లో పాల్గొనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. సస్టైనబుల్ ఫ్యూచర్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డీప్ లెర్నింగ్ టెక్నాలజీస్ అనే థీమ్ కింద జరిగిన ఈ కార్యక్రమం లో ప్రముఖులు మరియు నిష్ణాతులైన నిపుణులతో సరికొత్త పోకడలు మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో అద్భుతమైన పురోగతి మరియు పరిశోధన అంశాల పై ఈ కార్యక్రమం లో చర్చ లు జరిగినట్లు ఆయన అన్నారు. దేశవిదేశాల నుంచి ఎంతో మంది ప్రొఫెసర్ లు మరియు పరిశోధకులు ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు మరియు పండితుల అనుభవాలను పంచుకోవడానికి మరియు మార్పిడి చేసుకోవడానికి ఈ సమావేశం ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించిందని, అందులో తమ కళాశాల ప్రొఫెసర్ సి. కుమార్ కు ఈ అవకాశము రావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ప్రొఫెసర్ సి. కుమార్ ను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్

ప్రెసిడెంట్‌గా డాక్టర్ మమతా లక్ష్మి ఏకగ్రీవం

విశాలాంధ్ర- పీలేరు : ఇండియన్ మెడికల్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్గా డాక్టర్ మమతా లక్ష్మి అధ్యక్షురాలుగా ఏకగ్రీవం అయ్యారు స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ మమతా లక్ష్మిని గుప్త హాస్పిటల్ నందు ఘనంగా సత్కరించి సన్మానించారు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మాజీ బోర్డు సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి మాట్లాడుతూ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ మమతలక్ష్మి ఎంతో మంది పేద రోగులకు వైద్య సేవలు అందించడం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లుక వారి వారికి సాటి లేరని కొనియాడారు అలాగే మెడికల్ అసోసియేషన్స్ లో మరెన్నో పదవులు వరించాలని ఆమెను అభినందించారు అదేవిధంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బలస వేణుగోపాల్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఎంపిక కావడం పట్ల అభినందించడం అభినందించారు వైద్య వృత్తిలో రోగులకు సేవలు అందించడంలో గుప్తా హాస్టల్ డాక్టర్లు ఎనలేని సేవలు అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాజా అమర్నాథ్ మహేష్ వనిత కృష్ణమూర్తి నాగరాజ తదితరులు పాల్గొన్నారు

పీఎన్‌డీటీ యాక్ట్ 1994పై అవగాహన సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నాడు పట్టణంలోని ఏబీఎం స్కూల్ ఆవరణలో పీపీ పీఎన్‌డీటీ యాక్ట్ 1994పై అవగాహణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూతురంటే కాదు భారం కుటుంబానికి దేవుడు ఇచ్చిన వరం అన్నారు. ఆడ అయినా మగ అయిన పిల్లలు ఇద్దరు ఒక్కటే అని, గర్భశ్రావం తల్లి ప్రాణానాకి హానికరం అన్నారు. లింగ వివక్షతో గర్భస్రవానికి పాల్పడకంటి పీఎన్‌డీటీ 1994చట్టానికి గురి కాకండి అన్నారు. చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి, అందుకు సహకరించిన వారికి 3 నుండి 5సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. అనంతరం పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌పి ఎస్.రాజేశ్వరి, ఎస్ఐఆర్‌డి సొసైటీ ప్రెసిడెంట్ ఎంవీ సుబ్బారెడ్డి, కార్యదర్శి చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగభవాణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా 62వ కేవిఎస్ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర కడప జిల్లా బ్యూరో : ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయ కడపలో 62వ కేవిఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యాలయ ప్రిన్సిపాల్ మునేష్ మీనా, ముఖ్య అతిథి ఓబుల్ రెడ్డి కేంద్రీయ విద్యాలయ సంస్థాన్ చరిత్రపై ప్రసంగించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథి విద్యార్థులను ఆశీర్వదించి, ప్రసంగించారు. తల్లిదండ్రులు కూడా కార్యక్రమాన్ని తిలకించారు.

రణరంగంగా మారిన నీటి సంఘం ఎన్నికలు

ఇన్చార్జి వర్సెస్ జిల్లా అధ్యక్షుడు - వర్గపోరుతో సతమతమవుతున్న తెలుగు తమ్ముళ్లు
కూటమినేతల మధ్య కుమ్ములాటలు - రాజంపేట నియోజకవర్గం లో మరోసారి బగ్గు మన్న వర్గ విభేదాలు
అధికారులను సైతం లెక్కచేయని నాయకులు -పింఛా ఎన్నికల కేంద్రాన్ని సందర్శించిన రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నదియాదేవి

విశాలాంధ్ర- సుండుపల్లె: మండల పరిధిలో అధికార పార్టీకి చెందిన కూటమి నేతల మధ్య ఇన్చార్జ్ వర్సెస్ జిల్లా అధ్యక్షులు మధ్య విభేదాలు కారణంగా ఇరువర్గాల నాయకులు నీటి సంఘం ఎన్నికల సందర్భంగా ఇరు వర్గాల నాయకులు వాగ్వాదానికి దిగి రణరంగంగా మారింది. పింఛా ప్రాజెక్టుకు సంబంధించిన నీటి సంఘం ఎన్నికలను పింఛా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసులు భారీ బందోబస్తు నడుమ నిర్వహించారు. ఎం పీ డీ వో సుధాకర్ రెడ్డి ఎన్నికల అధికారిగా ఉన్నారు. ఉదయం నామినేషన్ల ప్రక్రియ నుండే సుగవాసి బాలసుబ్రమణ్యం, జగన్మోహన్ రాజు వర్గీయుల మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. రెండు వర్గాల వారు పరస్పరం గొడవ పడుతుండడంతో ఎన్నికలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఇరు వర్గాల వారిని టి సి రూమ్ ల నుండి పోలీసులు బయటకు పంపే క్రమంలో ఒక వర్గంలోని కూటమి కార్యకర్తలు ఓ అధికారిపై చేయి చేసుకున్నడు, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఇరువర్గాల వాగ్వాదాలు తారాస్థాయికి చేరడంతో ఎన్నికల అధికారి సుధాకర్ రెడ్డి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. దీంతో రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, చిన్నమండెం ఎస్సై సుధాకర్, వీరబల్లి ఎస్ఐ మోహన్ నాయక్ పోలీస్ సిబ్బంది ఎన్నికల కేంద్రానికి వచ్చి బందోబస్తును నిర్వహించారు. అనంతరం రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి ఎన్నికల కేంద్రానికి సందర్శించి ఇరువర్గాల నాయకులతో చర్చించి ఎన్నికలను తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు వాయిదా వేశారు.

ఏఐటీయూసీ జిల్లా జనరల్ బాడీ

సమావేశం విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-మదనపల్లె: డిసెంబర్ 20వ తేదీన రాయచోటి లో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.సాంబశివ తెలిపారు. శనివారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు మాసాలు దాటుతున్న ఇంతవరకు ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు జరపడంలో వైఫల్యం చెందారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, జిల్లా ఉపాధ్యక్షుడు దేవా, సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ధనలక్ష్మి, రేఖా ,భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర – కలికిరి: మండలంలో నీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. కలికిరి మండలంలో కలికిరి పెద్ద చెరువు, గుండ్లూరు భయపరెడ్డి చెరువు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తాహసిల్దార్ మహేశ్వరి బాయ్ ఆధ్వర్యంలో కలికిరి పెద్ద చెరువు సంఘంలో జరిగిన ఎన్నికల్లో రత్నశేఖర్ రెడ్డి, సుందర్ రాజుల శెట్టి, మహమ్మదాలీ, పాపిరెడ్డి, ప్రతాపరెడ్డిలు సభ్యులుగా ఉండగా జి రత్నశేఖర్ రెడ్డి చైర్మన్ గాను, సుందర్ రాజుల శెట్టి వైస్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీడీవో భానుమూర్తి రావు ఆధ్వర్యంలో జరిగిన సంఘంలో రామచంద్రయ్య, సరళ, శ్యామలమ్మ, గురవయ్య, నాగయ్య లు సభ్యులుగా ఉండగా చైర్మన్గా రామచంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన రత్న శేఖర్ రెడ్డి రామచంద్రయ్యలు మాట్లాడుతూ.చెరువులను అభివృద్ధి చేసి రైతుల కు ఉపయోగపడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఇ రామచంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం నాయకులు నిజాముద్దీన్, రెడ్డప్ప రెడ్డి, ఎర్రం రెడ్డి, సనావుల్లా వైజాగ్ బాషా తదితర నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులోకి ఏజే హాస్పిటల్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో పంచాయతీ ఆఫీసు ఎదురుగా మల్లెల వీధిలో అదునాతుల పరికరాలతో మెరుగైన వైద్యాన్ని అందించేందుకు నూతనంగా ఏజే హాస్పిటల్ (24 గంటలు)ప్రారంభం అయిందని నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ కే ఆలీమ్ ఎంబిబిఎస్ ఎంఎస్ ఆర్తో కీళ్లు ఎముకలు నడుమ నొప్పు నిపుణులు అలాగే డాక్టర్ డి. జెన్నీఫర్ ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసిన్స్ ఫిజీషియన్ అండ్ డయాబెటిస్ షుగర్ బీపీ గుండె ఎమర్జెన్సీ నిపుణులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ తమ ఏజే ఆసుపత్రి నందు షుగర్ హై బీపీ గుండె కిడ్నీ సమస్యలు విష జ్వరాలు మలేరియా ఆస్తమా కామెర్లు, తలనొప్పి మైగ్రేన్ టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులకు చికిత్సలు అందించడమే కాకుండా ఆపరేషన్ లేకుండా నడుము నొప్పికి మోకాళ్ళ నొప్పికి తాత్కాలిక పరిష్కారం చేస్తామని తెలిపారు డిజిటల్ ఎక్సరే సౌకర్యంతో పాటు అన్ని రకముల రక్త పరీక్షలు చేయబడుతున్నని అందుకు ఏజే హాస్పిటల్ లో అన్ని రకముల హెల్త్ కార్డ్స్ సౌకర్యం కూడా కలదని తెలిపారు కీళ్ల నొప్పులు విరిగిన ఎముకలు నడుము భుజం నొప్పి తిమ్మిర్లు మంటలతోపాటు అత్యవసర చికిత్సలైన పాము కాటు తేలుకాటు పాయిజన్ కేర్ హార్ట్ ఎటాక్ వంటి వాటికి యాక్సిడెంట్ కేసులను అన్నివేళల చికిత్సలు చేయబడునని తెలిపారు తమ ఆసుపత్రి నందు సెంటర్ ఫర్ జనరల్ మెడిసిన్స్ కలదని పీలేరు పరిసర ప్రాంతాలలో వారికి మెరుగైన వైద్యం అందించేందుకే ఈ ఏజే హాస్పిటల్ ప్రజలకు అందుబాటులోకి ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యులు డాక్టర్ ఎస్ కే ఆలీమ్ డాక్టర్ డి. జెన్నీఫర్ లు తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 7382291294,08584-241512 కు సంప్రదించాలని తెలిపారు

ఏకగ్రీవంగా ఎన్నికైన నీటి సంఘం ఎన్నికలు

చక్రం తిప్పిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి, నందగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: మండలంలో నిర్వహించిన 11 నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో అధికారులు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని బద్వేల్ నియోజకవర్గంతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి లు పేర్కొన్నారు. శనివారం నాడు నిర్వహించిన నీటి సంఘం ఎన్నికలలో మండల పరిధిలోని 11చెరువులకు ఎన్నికలునిర్వహించగా అందరు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శనివారం నాడు జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు.

లోక్ అదాలత్‌లో 441 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్‌లో 441 కేసులు పరిష్కారం కాగా, ఆ కేసులకు సంబంధించి 55లక్షలు రూపాయల నగదును పరిష్కారం చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: ముఖ్యమంత్రి సహాయ నిధికింద మంజూరైన రూ. 20 లక్షల చెక్కులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా పంపిణీ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయనే స్వయంగా వారి ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. పట్టణంలోని ప్రభావతి, హర్షవర్ధన్, సహదేవరెడ్డి, రేవంత్, అంజమ్మ, రహీమున్నీసాలు చెక్కులు పొందిన వారిలో ఉన్నారు.

పీలేరులో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు మండలంలోని శనివారం జరిగిన చెరువు నీటి సంఘాలు అన్ని ఏకగ్రీవం అయినాయి. స్థానిక తహసీల్దార్ భీమేశ్వర్ రావు ఆధ్వర్యంలో పీలేరు మండలంలోని పీలేరు, గూడరేవు పల్లి, దొడ్డిపల్లిలలో చెరువు నీటి సంఘాలు జరిగాయి.గూడరేవుపల్లి సూరప్ప చెరువు అధ్యక్షుడిగా అన్నారెడ్డి, ఉపాధ్యక్షుడిగా విశ్వనాథ్, సభ్యులుగా నాగరాజ, హరినాథ్, మల్లికార్జున , వెంకటరమణ. దొడ్డిపల్లె చింతలచెరువుకు అధ్యక్షుడిగా రాయల రమణ, ఉపాధ్యక్షుడిగా మోకాటి ఎర్రయ్య , సభ్యులు బాలాజీ, సురేంద్ర , ఎర్రయ్య , రామ్మూర్తి, వేణుగోపాల్ పీలేరు అయ్యప్ప నేనిచెరువు అధ్యక్షుడిగా హరిబాబు , ఉపాధ్యక్షుడిగా నారాయణ , సభ్యులు సరస్వతమ్మ ,రాజగోపాల్ రెడ్డి, రమేష్ బాబు, రాజమ్మ ఏకగ్రీవ ఎన్నికయ్యారు.నీటి వినియోగదారుల ఎన్నికలలో గెలుపొందిన వారందరికి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు.

అయ్యవారి పల్లె నీటిసంఘం చైర్మెన్‌గా వర్రా వీరారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆశీస్సులతో చాపాడు మండలంలోని అయ్యవారి పల్లె గ్రామానికి చెందిన వర్రా రవిరెడ్డి 69వ నీటి సంఘం చైర్మెన్‌గా, వైస్ చైర్మెన్‌గా నరహరిపురం గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డి ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా 70వ నీటి సంఘం చైర్మెన్‌గా నక్కలదిన్నె నారాయణ రెడ్డి, వైస్ చైర్మెన్‌గా రవీంద్రా రెడ్డి ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని కడప జిల్లా పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు టీడీపీ నాయకులు నిరంజన్ రెడ్డి, నరహరిపురం టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, తిప్పిరెడ్డి పల్లె టిడిపి నాయకులు సుబ్బరాయుడు, ఓబాయపల్లె ఓబుల్ రెడ్డి, అనంతపురం గ్రామ టిడిపి నాయకులు వీరనారాయణ యాదవ్, సీతంపల్లి టీడీపీ నాయకుడు ప్రతాప్, గ్రామ నాయకులు కిట్టయ్య, పి.చిన్న సుబ్బరాయుడు, పి.పెద్ద సుబ్బరాయుడు, నడిపి నాగన్న, పి.వెంకటరమణ, అయ్యవారి పల్లె రమణారెడ్డితో పాటు ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగల ఘాతకానికి యువకుడు మృతి



విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని వావిలోడ్డుబిడికి సమీపంలో రెడ్డిచెరువు వద్ద అడవి పందుల కోసం పొలము చుట్టూ అక్రమంగా తీసిన విద్యుత్ వైర్లు తీయడంతో అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు రైతు మూడే వెంకటరమణ నాయక్(35)మృతి చెందాడు.గ్రామస్తుల వివరాల మేరకు మాచిరెడ్డిగారిపల్లి వావిలొడ్డు బిడికి సమీపంలోని రెడ్డి చెరువు వద్ద చిన్నబిడికికి చెందిన రవి నాయక్ కు సంబంధించిన పొలంలో అడవి పందులు కోసం పొలం చుట్టూ కరెంటు తీశాడని అది తెలియని వెంకటరమణ నాయక్ విద్యుత్ వైర్లు తగిలి బ్రతకానికి బలయాడని తెలిపారు. మృతుడికి భార్యతో పాటు,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ యజమాని విద్యుత్ వైర్లు తగిలి చనిపోవడంతో ఇక మాకు దిక్కెవరంటూ భార్యతో పాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులను గ్రామస్తులు కోరారు అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు పేర్కొన్నారు. శనివారం నాడు స్థానిక పెన్నా నగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వై.హరి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర ద్వారా 15000 ఇస్తానని చెప్పి గాలికి వదలడం సమంజసం కాదన్నారు. ఆటో డ్రైవర్లకు మెడలకు ఉరితాళ్లు బిగించి కేంద్రం తెచ్చిన గెజిట్ నెంబర్ 897 ఫెనాల్టీల బాదుడును వ్యతిరేకించి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చోబెట్టడంలో కీలకపాత్ర వహించిన ఆటో డ్రైవర్లకు అండగా ఉండాల్సింది పోయి చంద్రబాబు ప్రభుత్వం తక్కువేం కానట్లు కేంద్రం తెచ్చిన గెజిట్‌కు అనుబంధంగా జీఓ 21, 31 తేవడం దుర్మార్గం అన్నారు. మాజీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామయ్య మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు వెడల్పు లేకపోవడం, ఉన్న రోడ్లు గుంతలమయం చేసి వాహనదారులకు తీవ్ర ఇబ్బందిని గురి చేస్తుంటే వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నా రన్నారు. ప్రజలు కట్టే పన్నులు, ఆటో డ్రైవర్లు కట్టే సెస్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్భాటపు ప్రచారాలకే సరిచేస్తున్నారని, స్వయం ఉపాధితో తమ సొంత కాళ్లపై నిలబడుతున్న డ్రైవర్లను ఆదుకునేందుకు సంక్షేమం బోర్డును ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఒక మండలం నుంచి మరో మండలానికి టోల్‌గేట్లు ఏర్పాటుచేయాలనే ఆలోచనే దుర్మార్గమని అన్నారు. అనంతరం నూతన కమిటీని హాజరైన కార్మికులు ఎన్నుకున్నారు. పట్టణ గౌరవ అధ్యక్షులుగా బి.రామయ్య, అధ్యక్ష, కార్యదర్శులుగా మచ్చా శ్రీను, వై.హరి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, రమణ, బాబు, గురునాథ్, సీ.బాబు, హరిబాబు, సీ.నరసింహా, సహాయ కార్యదర్శులుగా ఎల్లయ్య, దౌలా, శివ, హుస్సేన్ బాషా, కోశాధికారిగా సుబ్బయ్య, సమితి సభ్యులుగా భీమగుండం శ్రీను, నాయబ్ రసూల్, కళ్యాణ్, పీరా, నాగన్న, మీరావలి, నారాయణ తదితరులకు ఎన్నుకోవడం జరిగింది.

నూతన చిత్రాన్ని ప్రారంభించిన నంద్యాల కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వన్ మీడియా వారి ప్రొడక్షన్ నంబర్ 10 నూతన చిత్ర చిత్రీకరణను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రారంభించారు. స్థానిక రామేశ్వరం శివాలయం దేవస్థానం నందు వన్ మీడియా ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు యువకులు చిత్రీకరిస్తున్న నూతన చిత్ర పూజా కార్యక్రమంలో పాల్గొని చిత్రం యొక్క షూటింగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రొద్దుటూరు యువకులు చిత్రీకరిస్తున్న ఈ చిత్రం సంపూర్ణంగా పూర్తి చేసుకొని థియేటర్లలో ప్రజలను ఆకట్టుకోవాలని చిత్ర యూనిట్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, యువ నాయకులు ఆసం సురేష్ కుమార్ రెడ్డి, బచ్చల వీరప్రతాప్, చిత్ర యూనిట్ టీం పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె మండలంలోని నాలుగు ప్రధాన చెరువులకు శనివారం ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. సిటిఎం గ్రామంలోని చిన్నాయన చెరువుకు ఎంపీడీఓ తాజ్ మస్రూర్, కొత్త వారిపల్లి ప్రాంతంలోని పెద్ద చెరువుకు తహసిల్దార్ ఖాజాబీ, చీకల బైలు లోని వెంకటమ్మ చెరువుకు అగ్రికల్చర్ ఆఫీసర్ నాగప్రసాద్, తట్టివారి పల్లిలోని నింగిశెట్టి చెరువుకు సివిల్ సప్లై డిటి రెడ్డెప్ప లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ప్రధానంగా నాలుగు చెరువులకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులే నాలుగు చెరువుల సాగినీటి సంఘాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. పెద్ద చెరువుకు వేమన్న, చిన్నాయన చెరువుకు ప్రసాద్ నాయుడు, నింగిశెట్టి చెరువుకు రాజన్న, వెంకటమ్మ చెరువుకు శివ లు అధ్యక్షులుగా ఏకగ్రీవమయ్యారు. ఈ ఎన్నికలకు ప్రత్యర్థి పార్టీల నుంచి పోటీ లేకపోవడంతో ప్రశాంతంగా ముగిశాయి.

సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవమే

విశాలాంధ్ర-రామసముద్రం :మండలంలోని ఎనిమిది సాగునీటి సంఘాలు ఎన్నికలు శనివారం నిర్వహించగా ఏకగ్రీవమయ్యాయి ఆయా సాగునీటి సంఘాల ఎన్నికల అధికారులు ఏకగ్రీవమైనట్లు సాగునీటి సంఘాల చైర్మన్ లకు ఎన్నిక పత్రాలు అందజేశారు రామసముద్రం అగ్రహారం చెరువు పాలబత్తుని వెంకటాచలం చైర్మన్ గాను కృష్ణప్ప వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు అలాగే ఉప్పు నెల్లి చిన్నచెరువు చైర్మన్గా సుధాకర్ రెడ్డి వైస్ చైర్మన్ గా బల్ల హరినాథ్ రెడ్డి గొల్లపల్లి చెరువు చైర్మన్గా అమరప్ప వైస్ చైర్మన్ గా కరీముల్లా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు పులపాడు కిచ్చిలి చెంగారెడ్డి చోటిమాబీ కనగాని చెరువు కృష్ణారెడ్డి సందూరు చెరువు శంకర్ రెడ్డి కళావతమ్మ వడ్డివాని చెరువు ఈశ్వర్ రెడ్డి వాలేశ్వర్ రెడ్డి పాయ చెరువు సుబ్రహ్మణ్యం రాజు ఎన్నిక కాబడ్డారు వీరిని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చిన్ను కృష్ణంరాజు యాదవ్ రాజేష్ శివశంకర్ రాజశ్రీ మెడికల్స్ పెద్దిరెడ్డి సీతారామస్వామి బేకరీ జనార్దన్ రూపేష్ రెడ్డి లోకనాథ్ రాజు సోమశేఖర్ రెడ్డి బాలాజీ బీసీ సెల్ వెంకటరమణ శివారెడ్డి రెడ్డప్ప రెడ్డి రమేష్ రెడ్డి వెంకటరమణారెడ్డి హరినాథ్ రెడ్డి రామకృష్ణారెడ్డి మట్లవారిపల్లి కృష్ణమూర్తి శ్రీనివాసులు నాయుడు చాంద్ భాషా చలపతి శ్రీనివాసులు ఎల్ శివ తదితరులు పాల్గొన్నారు

చల్లా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయ కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా పట్టణంలోని మైదుకూరు రోడ్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చల్లా రాజగోపాల్ కుమారుడు చల్లా మహేష్ యాదవ్, కోడలు, ట్రైనింగ్ డీఎస్పీ చల్లా పావనిలు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మదనపల్లె:- అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలంలో శనివారం తంబళ్లపల్లి మండల వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపుతోంది. మృతుని కుటుంబీకుల కథనం మేరకు.. తంబళ్లపల్లె మండలం, ముక్రవారిపల్లికి చెందిన పెద్ద వెంకటరమణ కుమారుడు బూచిపల్లి రవీంద్ర(56) కురబలకోట మండలం, ముదివేడు పంచాయతి, కడప క్రాస్ రోడ్డులో ఉండే లతీఫా ఇంట్లో అనుమానాస్పదస్థితిలో చనిపోయి ఉండడం శనివారం ఉదయం మృతుని కుటుంబీకులకు సమాచారం అందింది. వెంటనే వారు ఘటనాస్థలానికి చేరుకుని రవీంద్ర మృతదేహాన్ని పరిశీలించి, ఒంటిపై గాయాలను చూసి కన్నీరు మున్నీరయ్యారు. కటనకు గల కారణాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

సాగు భూముల సాధనకై ఆర్డీవో కార్యాలయం ముందు నిరసనను జయప్రదం చేయండి - సిపిఐ

విశాలాంధ్ర - బద్వేలు : సాగు భూముల సాధనకై ఆర్డీవో కార్యాలయం ముందు సోమవారం జరిగే నిరసన కార్యక్రమానికి భూమిలేని పేదలు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీరశేఖర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానుయేలు గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. శనివారం జేవీ భవన్ లో విలేకరుల సమావేశంనిర్వహించారు ఈ సందర్భంగా వీర శేఖర్ మాట్లాడుతూ. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పైబడినప్పటికీ ఈనాటికీ దళిత గిరిజనులకు భూములు లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన దళితులకు గిరిజనులకు వ్యవసాయ కూలీలకు పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీలను ఇస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రతి కుటుంబానికి భూములు ఇస్తామని చెప్పి గద్దెనెక్కి వారిని విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. పేదవారికి పంచాల్సిన భూమి కొంతమంది బడా నాయకుల వద్ద బినామీ పేర్లతో వందల ఎకరాలు ఉన్నా రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. బద్వేలు నియోజకవర్గంలో 30 వేల ఎకరాలు కబ్జాకు గురైందని లెక్కలు చెబుతున్న ఏ ఒక్క ఎకరం కూడా రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవన్నారు. కడప జిల్లా వ్యాప్తంగా దళిత హక్కుల పోరాట సమితి, ఏపీ గిరిజన సమైక్య, డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రతి పేదవాడికి రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని ఇప్పటికే కడప, పులివెందుల, జమ్మలమడుగు, ఆర్డీవో కార్యాలయాల ముందు నిరసన తెలియజేసి వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. నిరుపేదలకు వ్యక్తిగత అర్జీలు పెట్టించడంతోపాటు వారికి ప్రభుత్వం రెండెకరాల సాగుభూమి పంపిణీ జరిగేంత వరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు పెంచలయ్య వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలు అవుతున్నప్పటికీ విధులకు హాజరుకాని నలుగురు ఉద్యోగస్తుల మీద తక్షణ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫోన్ ధ్వారా ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే వైద్య సహాయం నిమ్మిత్తం హాస్పిటల్‌కు వచ్చేటువంటి పేషెంట్స్ కు మంచి వైద్యం అందజేయాలని తెలియచేశారు.

జోయాలుక్కాస్ గోల్డ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మండిపల్లి హరితమ్మ

విశాలాంధ్ర-రాయచోటి:రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరితమ్మ, మేనల్లుడు మౌర్యారెడ్డిలు శనివారం పట్టణం లోని మదనపల్లె రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జోయాలుక్కాస్ గోల్డ్ ఎగ్జిబిషన్ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో జోయాలుక్కాస్ గోల్డ్ ఎగ్జిబిషన్ సెంటర్‌ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు. జోయాలుక్కాస్ నిర్వాహకులు కస్టమర్లకు నాణ్యమైన గోల్డ్ విక్రయించి ఖాతాదారుల మన్ననలు పొందాలన్నారు. జోయాలుకాస్ నిర్వాహకులు ఇలాంటి ఎగ్జిబిషన్లు మరిన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.

ఎద్దులకొండ నీటిసంఘం అధ్యక్షుడిగా బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం అలిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని ఎద్దుల కొండ కాలువ నీటి సంఘం అధ్యక్షునిగా వేంపల్లి పట్టణం కర్నాల వీధికి చెందిన బాలం సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బలిజ సంఘం తరపున ఈయన ఎన్నికయ్యేందుకు ఇరు పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఉపాధ్యక్షురాలుగా వేంపల్లి పట్టణం గొల్ల వీధికి చెందిన నంద్యాల గంగమ్మ ఎన్నికయ్యారు. కాగా నీటి సంఘం అధ్యక్షుడిగా బాలం సుబ్రహ్మణ్యం తండ్రి దివంగత బాలం సుబ్బరాయుడు ఇదే ఎద్దుల కొండ కాలువ నీటి సంఘానికి రెండు పర్యాయాలు అధ్యక్షునిగా పనిచేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇరు పార్టీలు సుబ్రమణ్యంను నీటి సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సంపూర్ణ సహకారం అందించాయి. తన ఎన్నిక ఏకగ్రీవమయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ బాలసుబ్రమణ్యం కృతజ్ఞతలు తెలిపారు.

బి.మఠం నీటి సంఘం ఎన్నికలు నాలుగు చోట్ల ఏకగ్రీవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : మండలం పరిధిలోనే నాలుగు పంచా యతీలలో నీటి సంఘం ఎన్నికలను అధికార పార్టీ నాలుగు చోట్ల ఎన్నికలను ఏకాగ్రంగా చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక చేశారు. బ్రహ్మంగారిమఠం మండలంలో నాలుగు పంచాయతీలలో నీటి సంఘం ఎన్నికలు మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఎన్నికలను ప్రశాంతంగా ఏకగ్రీవమయ్యారు. తన సొంత పంచాయతీ పలుగు రోళ్లపల్లె మడేరు చెరువు ఎల్ఎస్ పి చైర్మన్‌గా లగసాని వీరయ్య యాదవ్, వైస్ చైర్మన్ గా పోలు ఈశ్వర రెడ్డి, కమ్మవారిపల్లె, చైర్మన్‌గా బోయపాటి చంద్రబాబు నాయుడు, వైస్ చైర్మన్ మందగిరి రంగయ్య, మల్లేపల్లి పంచాయతీ లింగాల దీన్నే పల్లె చైర్మన్ గా సెగినేని చిన్న గురయ్య, వైస్ చైర్మన్ గా లెక్కల జయనర్సింహారెడ్డి, సోమిరెడ్డి పల్లె పంచాయతీలోని మదిరెడ్డిపల్లె ఆయకట్టు చైర్మన్ గా పెసల ఈశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా, భోగి రెడ్డి ఓబుల్ రెడ్డి, తో పాటు ఆ పంచాయతీలోని నెంబర్లను కూడా ఏకాగ్రం చేసుకున్నారు ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు మైదుకూరు డిఎస్పి ఆదేశాల మేరకు సీఐ, శివ శంకర్, పరిరక్షణలో బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్, ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు ఎన్నికలకు మండల అధికారులు, బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, దామోదర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, విస్తరణ అధికారి , ఏవో, మల్లికార్జున ఈవోపీఆర్డి కుమారరంగయ్య, డిప్యూటీ తాహశీల్దారులు,, జాన్సన్, సాంబశివారెడ్డి, మండల విద్యాశాఖ, అధికారి పుల్లయ్య వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికలను నాలుగు పంచాయతీలలో ఏకాగ్రంగా కైవసం చేసుకున్నారు చేశారునాయకులు సాంబశివరెడ్డి పూజ శివ, యాదవ్ ముద్దు కృష్ణ నాయుడు, భాస్కర్ యాదవ్, లగసాని గంగరాజు సుధాకర్ యాదవ్, భగీరథ, నాయుడు , సెగినేని, పోతులూరయ్య, భద్రయ్య రెవెన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది, బి మఠం పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘం చైర్మన్‌గా వీరారెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆశీస్సులతో 69వ నీటి సంఘం చైర్మెన్ గా అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వర్రా వీరారెడ్డి వైస్ చైర్మన్ గా నరహరిపురం గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి ఎన్నిక కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి,కల్లూరు టిడిపి నాయకులు నిరంజన్ రెడ్డి, నరహరిపురం టిడిపి నాయకులు కృష్ణారెడ్డి,తిప్పిరెడ్డిపల్లె టిడిపి నాయకులు సుబ్బరాయుడు ఓబాయపల్లె ఓబుల్ రెడ్డి అనంతపురం గ్రామ టిడిపి నాయకులు వీరనారాయణ యాదవ్, సీతంపల్లె టిడిపి నాయకుడు ప్రతాప్, గ్రామ నాయకులు కిట్టయ్య పి. చిన్న సుబ్బరాయుడు పి. పెద్ద సుబ్బరాయుడు నడిపి నాగన్న పి. వెంకటరమణ అయ్యవారిపల్లె రమణారెడ్డి ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు మేము సైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు అయ్యవారయ్య తెలిపారు. కడప నగరం ఎన్జీవో కాలనీకి చెందిన ఒక అనాధ మహిళ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆమెకు అంత్యక్రియలు చేయడానికి సంబంధికులు ఎవరు రాలేదు. చిన్నచౌక్ ఎస్ఐ రాజరాజేశ్వర రెడ్డి ఆదేశాలతో, మేము సైతం సేవా సంస్థ సభ్యులుహిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేశారు ఈ కార్యక్రమంలో అయ్యావారయ్య రామలోకం షామియానా సురేష్ రామరాజు గురవయ్య,భాను ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు

పోలీసు అధికారులను, పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, మదనపల్లి, రాజంపేట సబ్ డివిజన్ల పరిధిలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలకు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శనివారం పోలీసు అధికారులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎక్కడ ఎలాంటి గొడవలు ఘర్షణలు తలెత్తకుండా పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లతో పాటు, ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామాలలో ఎటువంటి గొడవలు పెట్టుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముందస్తుగా హెచ్చరికలు జారీ చేశారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటుగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయాలని ఆదేశించడంతో, ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో సాగునీటి సాంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో జిల్లా పోలీసు అధికారులను, పోలీసు సిబ్బందిని ఎస్పీ ఓ ప్రకటనలో అభినందించారు.

15 సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

సాగునీటి వినియోగదారుల సంఘాలు, ప్రజలకు మంత్రి ధన్యవాదాలు

విశాలాంధ్ర-రాయచోటి:జిల్లాలో నేడు నిర్వహించిన సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలలో రాయచోటి నియోజకవర్గం 6 మండలాల్లోని మొత్తం 15 సాగునీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించి తెదేపా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మొత్తం 15 సాగునీటి వినియోగదారుల సంఘాలకు తెదేపా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి వినియోగదారుల సంఘాలను నిర్వీర్యం చేసి ఎన్నికలు నిర్వహించక పోవడంతో పాటు వాటి నిర్వహణను అస్సలు పట్టించుకోకపోవడం వల్ల సాగులో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరిగి సంఘాలకు సభ్యులు ఏర్పడడంతో నిర్వహణ మెరుగవుతుందన్నారు. అంతేగాక వీటి నిర్వహణకు ప్రభుత్వం నుంచి కూడా పూర్తి సహకారం అందుతుందన్నారు. నియోజకవర్గంలో తెదేపాకు పూర్తిగా మద్దతు తెలిపి ఈ ఎన్నికలను ఏకగ్రీవం చేయడం పట్ల సాగునీటి వినియోగదారుల సంఘాలు, ప్రజలందరికి మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

కంచాలమ్మ గండి చెరువు సాగునీటి సంఘ అధ్యక్షుడుగా పాపిరెడ్డి రఘునాథరెడ్డి ఏకగ్రీవం

రాయచోటి మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరం సమీపంలోని కంచాలమ్మ గండి చెరువు సాగునీటి సంఘ అధ్యక్షుడుగా పాపిరెడ్డి రఘునాథ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గంగిరెడ్డి రామంజులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా రామకృష్ణారెడ్డి, మారం వెంకట్రామిరెడ్డి, వాసుదేవ రెడ్డి, రాయచోటి రామకృష్ణలు ఎన్నుకున్నారు. సాగునీటి సంఘ నూతన అధ్యక్షుడు పాపిరెడ్డి రఘు నాథరెడ్డికి, ఉపాధ్యక్షుడు రామాంజులుకు, సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపి దుస్సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాపిరెడ్డి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ కంచాలమ్మ గండి చెరువు 600 ఎకరాల విస్తీర్ణం ఉందని, ఈ చెరువు అభివృద్ధికి కమిటీ సభ్యులతో కలిసి బాధ్యతగా కృషి చేస్తామన్నారు.